## GOVERNMENT DEGREE COLLEGE, MANCHERIAL, DIST: MANCHERIAL

## INTERNAL/ EXTERNAL EXAMS RELATED GRIEVANCES

1. **Providing Study Material**
2. **Conducting exams through Google Form**

# :శకుంతలోపాఖ్యానము:

ప్రతి పదార్థ తాత్పర్యములు:

1) విమల యశోనిధీ! పురుష వృత్త మెరుంగుచుండు జూవె వే
దములును బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహా పదా
ర్థము లివి యుండగా నరుడు దక్కొన నేర్చునె తన్ను మ్రుచ్చిలన్.

కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.

సందర్భము:శకుంతల రాజసభలో తన భర్త అయిన దుష్యంత మహారాజుతో మనిషి తనను తాను మోసగించుకోలేడని పలుకు సందర్భము లోనిది .

ప్రతిపదార్థము:

విమల=నిర్మలమైన // యశోనిధీ =కీర్తికి నిలయమైన వాడా! // వేదములును=నాలుగు వేదాలునూ //పంచభూతములు=భూమి,నీరు,అగ్ని,వాయువు,ఆకాశము అనే అయిదు ప్రకృతి శక్తులునూ // ధర్మువున్=ధర్మమునూ //.సంధ్యలున్=ఉదయ,సాయంకాల సంధ్యలునూ //అంతరాత్మయున్=తన హృదయమునూ //యముడును=యమధర్మరాజును //చంద్ర సూర్యులును=చంద్రుడునూ,సూర్యుడునూ //అహంబును=పగలునూ //రాత్రియున్=రాత్రియునూ //అన్=అను //ఇవి=ఈ యొక్క // మహాపదార్థములు=గొప్ప పదార్థాలు //ఉండగాన్=ఉండగా //నరుడు=మానవుడు //తన్నున్=తనను // తన్ను మ్రుచ్చిలన్=మోసగించుకొనుటకు //తక్కొనన్=పూనుకోవడానికి //నేర్చునే=సమర్థుడు అవుతాడా??(కాడు అని భావము)

తాత్పర్యము: నిర్మలమైన కీర్తికి నిలయమన వాడా ! ఓ దుష్యంత మహారాజా! వేదాలూ,పంచభూతాలూ,ధర్మమూ,ఉభయసంధ్యలూ,అంతరాత్మ,యమధర్మరాజు,చంద్ర సూర్యులు ,రాత్రింబగళ్ళు అనే ఈ మహా పదార్థాలు మానవుడిని ఎప్పటి కప్పుడు గమనిస్తూనే ఉంటాయి.కాబట్టి నరుడు తనను తాను మోసగించుకోలేడు.

2)విపరీత ప్రతి భాష లేమిటికి నుర్వీనాథ ! యీ పుత్ర గా

త్ర పరిష్వంగ సుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం

ద్ర పరాగ ప్రసరంబు జంధనము జంద్ర జ్యోత్స్నయున్ బుత్ర గా

త్ర పరిష్వంగము నట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే.

కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.

సందర్భము: శకుంతల పుతుడిని కౌగిలించుకోవడం ఎంత చల్లగా ,సుఖంగా ఉంటుందో దుష్యంతుడికి వివరించే సందర్భము లోనిది.

ప్రతి పదార్థము:

ఉర్వీనాథ=ఓ దుష్యంత మహారాజా! //విపరీత ప్రతిభాషలు==విరుద్ధములైన వాదములతో కూడిన మాటలు ఏమిటికి=ఎందుకు//ఈ =ఈ యొక్క //పుత్ర=పుత్రుడైన భరతుడి //గాత్ర =శరీరమును// పరిష్వంగ=కౌగిలించుకోవడంలో కలిగే //సుఖంబున్ =సుఖమును //చేకొనుము= అనుభవించుము //ముక్తాహార=ముత్యాల హారాలునూ//కర్పూర=పచ్చ కర్పూరము యొక్క //సాంద్ర=దట్టమైన //పరాగ=పొడి యొక్క //ప్రసరంబున్=పూతయునూ //చందనమున్=మంచి గంధమునూ //చంద్రజ్యోత్స్నయున్= వెన్నెలయునూ //జీవులకు=ప్రాణులకు //పుత్ర గాత్ర =కుమారుడి శరీరమును పరిష్వంగమునట్లు=కౌగిలించుకున్నట్టుగా //హృద్యంబు+ఏ=హృదయానికి సంతోషం కలిగిస్తుందా?(కలిగించదు అని భావం)// కడున్=మిక్కిలి //శీతమే=చల్లదనంగా ఉంటుందా?(ఉండదు అని భావం)

తాత్పర్యం: ఓ దుష్యంత మహారాజా! విరుద్ధములైన మాటలెందుకు?ఈ పుతుడిని కౌగిలించుకొని ,ఈతడి కౌగిలి వలన కలిగే సుఖాన్ని అనుభవించుము. ముత్యాల హారాలూ,పచ్చ కర్పూరపు దట్టమైన పొడులూ,మంచి గంధాలూ వెన్నెలా,ఇవేవే పుత్రుని కౌగిలి ఇచ్చునటువంటి సుఖాన్నీ,చల్లదనాన్నీ మనుషులకు ఇవ్వలేవు.

**3) నుత జల పూరితంబులగు నూతులు నూరిటి కంటె సూ**
**నృత వ్రత యొక బావి మేలు మరి బావులు నూరిటి కంటె నొక్కస**
**త్క్రతువది మేలు,తత్క్రతు శతంబున కంటె సుతుండు మేలు త**
**త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్**

.కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.

సందర్భము: శకుంతల తన భర్త అయిన దుష్యంతుడికి సత్య వాక్యము యొక్క గొప్పదనాన్ని వివరించు సందర్భము లోనిది.

ప్రతిపదార్థము:

సూనృత వ్రత= సత్యమును పలుకుటయే వ్రతముగా కల దుష్యంత మహారాజా! //నుతజల పూరితంబులగు=కొనియాడదగిన మంచి నీటి చేత నిండిన //నూతులు =చేద బావులు //నూరిటికంటె=నూరింటి కన్నా // ఒక బావి మేలు=ఒక దిగుడు బావి ఉత్తమము //మరి బావులు =అట్టి దిగుడు బావులు //నూరిటి కంటె=నూరింటి కన్నా //ఒక్క సత్క్రతువు =ఒక మంచి యజ్ఞము//అది మేలు= అది మిక్కిలి ఉత్తమము //తత్ క్రతు శతంబున కంటె=అట్టి మంచి యజ్ఞాలు నూరింటి కన్నా //సుతుండు మేలు=ఒక్క పుత్రుడు ఉత్తమము //తత్ =ఆ యొక్క //సుత శతకంబున కంటె=నూరుగురు పు త్రుల కన్నా //చూడగన్= ఆలోచించి చూడగా//ఒక సూనృత వాక్యము=ఒక్క సత్య వాక్యము //మేలు=మిక్కిలి ఉత్తమము

తాత్పర్యము: సత్యమును పలుకుటయే వ్రతముగా కల దుష్యంత మహారాజా! నుతజల కొనియాడదగిన మంచి నీటి చేత నిండిన చేద బావులు నూరింటి కన్నా ఒక దిగుడు బావి ఉత్తమము అట్టి దిగుడు బావులు నూరింటి కన్నా ఒక మంచి యజ్ఞము మిక్కిలి ఉత్తమము .అట్టి మంచి యజ్ఞాలు నూరింటి కన్నా ఒక్క పుత్రుడు ఉత్తమము. ఆ యొక్క నూరుగురు పుత్రుల కన్నా ఆలోచించి చూడగా ఒక్క సత్య వాక్యము మిక్కిలి ఉత్తమము

**4) గొనకొని వీడు నీకును శకుంతలకుం బ్రియ నందనుండు సే**

**కొని భరియింపు మీతని శకుంతల సత్యము వల్కె సాధ్వి స**

**ద్వినుత మహా పతివ్రత వివేకముతో నని దివ్యవాణి దా**

**వినిచె ధరాధినాథునకు విస్మయ మందగ దత్సభాసదుల్**

**కవి పరిచయం:** ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.

**సందర్భము:** శకుంతల ఎవరో తనకు తెలియదని దుష్యంతుడు పలుకగా ఆకాశవాణి దుష్యంతుడికి శకుంతల సత్యమే పలికినదని చెప్పు సందర్భము లోనిది .

**ప్రతిపదార్థము:**

గొనకొని=విశేషించి//వీడు=ఈ పిల్లవాడు అయిన భరతుడు //నీకును=నీకూ,//శకుంతలకుం=శకుంతలకునూ //

ప్రియ నందనుండు=ముద్దుల కొడుకు //ఈతనిన్=ఇతడిని //వివేకముతోన్=తెలివిగా //చేకొని =స్వీకరించి //భరియింపుము=పోషించుము //సాధ్వి=ఇల్లాలు //సద్+వినుత=మంచి వారి చేత కీర్తించబడునది //మహా పతివ్రత=గొప్ప పతివ్రత అయిన //శకుంతల=శకుంతల //సత్యము పల్కెన్ =నిజం మాట్లాడింది.//అని=అని //తత్+సభా సదుల్=ఆ సభలో నున్న వారు //విస్మయమున్+అందగన్=ఆశ్చర్య పడేటట్లుగా//దివ్యవాణి=ఆకాశ వాణి//తాన్=తాను//ధర+అధి నాథునకున్=రాజైన దుష్యంతుడికి /వినిచె=వినిపించినది.

**తాత్పర్యము:**

"ఈ పిల్లవాడు అయిన భరతుడు నీకూ,శకుంతలకునూ ముద్దుల కొడుకు. ఇతడిని తెలివిగా స్వీకరించి పోషించుము .ఇల్లాలూ .మంచి వారి చేత కీర్తించబడునదీ, గొప్ప పతివ్రతా అయిన శకుంతల నిజమునే మాట్లాడినది" అని ఆ సభలో నున్న వారు ఆశ్చర్య పడేటట్లుగా ఆకాశ వాణి రాజైన దుష్యంతుడికి వినిపించినది.

## :సందర్భ సహిత వ్యాఖ్యలు:

**1)మిన్నకయ అనుచితంబులు పలుకంగా నేల??/ /లేదా అరుగు మంబురుహానన ఎందుండి వచ్చి తందులకు వడిన్**

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.**

**సందర్భము: తననూ,తన కుమారుడినీ స్వీకరించుమని శకుంతల చెప్పిన పిదప తాను ఆమెను ఎరుగను అనీ, వచ్చిన చోటుకే తిరిగి వెళ్ళిపొమ్మని దుష్యంతుడు శకుంతలతో పలుకుతున్న సందర్భము లోనిది.**

**అర్థము: ఊరకనే తగని మాటలు మాట్లాడడం ఎందుకు?ఓ పద్మముఖీ! ఎక్కడినుంచి వచ్చావో అక్కడికే వెళ్ళి పో**

**వివరణ: శకుంతల తననూ,తన కుమారుడినీ ,స్వీకరించుమని పలుకగా లోకాపవాదానికి జడిసి దుష్యంతుడు శకుంతల కానీ ,ఆ కొడుకు కానీ తనకు తెలియదని,కాబట్టి నోటికి వచ్చినదల్లా మాట్లాడక ,వచ్చిన చోటికే తిరిగి పొమ్మని పలికాడు.**

**2) తప్పపలుక నగునె ధార్మికులకు**

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది.**

**సందర్భము:దుష్యంతుడు శకుంతల ఎవరో తనకు తెలియదని ,వచ్చిన చోటుకే తిరిగి పొమ్మని చెప్పాక ,శకుంతల ధర్మాత్ములకు మాట తప్పడం తగునా అని సూటిగా ప్రశ్నించిన సందర్భము లోనిది.**

**అర్థము:ధర్మాత్ములు అబద్ధం పలకడం తగదు.**

**వివరణ:శకుంతల తననూ ,తన కుమారుడినీ స్వీకరించుమని దుష్యంతుడితో పలుకగా అతడు వారెవ్వరో తనకు తెలియదని నిరాకరించగా "అన్నీ తెలిసీ తెలియనట్లుగా మాట్లాడుతున్నావు.సాక్షులు లేరు కదా అని ధర్మాత్ములకు అబద్ధం ఆడడం తగదు" అని హితవు పలికినది.**

## 3)నరుడు దక్కొన నేర్చునె తన్ను మ్రుచ్చిలన్

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

**సందర్భము: సాక్షులు లేరు కదా అని అబద్ధాలు పలుకడం ధర్మాత్ములకు తగదని, ప్రకృతి శక్తులు ఎప్పటికీ మానవుల్ని గమనిస్తు0టాయని శకుంతల దుష్య0తుడితో పలికే సందర్భము లోనిది.**

**అర్థము: మానవుడు తనను తాను వంచి0చుకోలేడు.( సత్యాన్ని దాచ లేడు)**

**వివరణ: శకుంతల ఎంత గుర్తు చేసినా దుష్యంతుడు తనకు ఏమీ తెలియదు అని అబద్ధం ఆడాడు...దానితో శకుంతల మానవుల ప్రవర్తనను వేదాలు,పంచభూతాలు,ధర్మ0 ,ఉభయ సంధ్యలూ,అంతరాత్మ,యముడు ,చంద్రసూర్యులూ మొదలైన వారు ఎప్పుడూ గమనిస్తూ ఉండగా తనను తాను మోసం చేసుకొని సత్యాన్ని కప్పిపెట్ట లేడని పలికింది.**

## 4) ఇహమున్ బరము గలదె మతి బరికి0పన్

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

**సందర్భము: అనుకూలవతి అయిన భార్యను తిరస్కరించడం సరికాదని శకుంతల హెచ్చరించే సందర్భము**

**అర్థము: ఆలోచిస్తే ఇహపరములు రెండూ ఉండవు.**

**వివరణ: తనను తిరస్కరించడం సరి కాదని,ప్రేమగా చూడమని శకుంతల వేడుకున్నది. పతివ్రత,గుణవతి,సంతానవతి అనుకూలవతి అయిన భార్యను తిరస్కరించే భర్తకు ఈ లోకంలోనూ,పర లోకంలోనూ సుఖాలు దక్కవని శకుంతల హెచ్చరించింది.**

## 5)దీపంబు వలన కొండొక దీపము ప్రభవించినట్లు

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

సందర్భము: శకుంతల పుత్రుడి ప్రాముఖ్యతను వివరిస్తూ శకుంతల పలికే సందర్భం లోనిది.

అర్థము:ఒక దీపము వలన మరొక దీపము పుట్టినట్లు.

వివరణ : శకుంతల భరతుడిని చూపుతూ ఒక దీపము నుండి మరొక దీపము పుట్టి ప్రకాశి0చినట్లుగా దుష్యంతుడి శరీరం నుండి భరతుడు పుట్టి ప్రకాశిస్తున్నాడని శకుంతల పలికే సందర్భము లోనిది.

## 6)జీవులకు హృద్యంబే కదున్ శీతమే?

కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది

సందర్భం: శకుంతల దుష్యంతుడికి కుమారుడి కౌగిలిలో ఉన్న సుఖాన్ని,చల్లదనాన్ని వివరించే సందర్భము లోనిది.

అర్థము:మానవుల మనస్సుకు హాయినీ ,చల్లదనాన్నీ కలిగించ లేవు.

వివరణ:శకుంతల దుష్యంతుడికి పుత్రుడిని కౌగిలించుకుంటే కలిగే ఆనందాన్ని,చల్లదనాన్ని వివరించింది.ముత్యాల హారాలు,మంచి గంధము,వెన్నెల ఇవేవీ కొడుకును కౌగిలించుకోవడంలో ఉన్న సుఖాన్నీ ,చల్లదనాన్నీ ఇవ్వ లేవని శకుంతల దుష్యన్తుడితో పలికింది.

## 7)సారమతీ చనునె నాటి సత్యము కలుగన్

కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది

సందర్భము; శకుంతల దుష్యంతుడితో భరతుడిని నిరాదరించడం సరి కాదని పలికే సందర్భము లోనిది.

అర్తఃము: మంచి బుద్ధి కలవాడా! ఆనాటి సత్యము ఉంది.

**వివరణ: మంచి బుద్ధి కల ఓ దుష్యంత మహారాజా! గొప్పవాడు,వంశోద్ధారకుడు,ధర్మప్రియుడైన కుమారుడిని ఆనాడు వివాహ కాలం నాటి ప్రమాణాన్ని మరిచి కాదనడం సరి కాదని శకుంతల దుష్యంతుడితో పలికింది.**

## 8)ఒక సూనృత వాక్యము మేలు చూడగన్

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

**సందర్భము: శకుంతల దుష్యంతుడికి సత్య వాక్య ప్రాముఖ్యతను వివరించే సందర్భము లోనిది.**

**అర్థము:ఒక్క సత్య వాక్యము మేలు**

**వివరణ: "నూరు నూతుల కంటే ఒక దిగుడు బావి ఉత్తమము.నూరు దిగుడు బావుల కంటే ఒక మంచి యజ్ఞము ఉత్తమము .నూరు మంచి యజ్ఞాల కంటే ఒక కొడుకు ఉత్తముడు.అట్టి నూరుగురు కొడుకుల కంటే ఒక సత్య వాక్యము ఉత్తమము ."అని శకుంతల సత్యవాక్యమే అన్నిటి కన్నా గొప్పదని తెల్పినది.**

## 9)ఎరుగు మెల్ల ధర్మంబుల కెందు బెద్ద యండ్రు సత్యంబు

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

**సందర్భము: శకుంతల దుష్యంతుడికి సత్య వాక్య ప్రాముఖ్యతను వివరించే సందర్భము లోనిది.**

**అర్థము :అన్ని ధర్మముల లోనూ సత్యమే గొప్పది**

**వివరణ: "తీర్థ యాత్రలకు వెళ్ళడం,వేదాలను అధ్యయనం చేయడం ఇవేవీ సత్యముతో సాటి వచ్చునవి కావు...అన్ని ధర్మాలలోనూ సత్యవాక్య పాలనమే గొప్పది" అని శకుంతల సత్యవాక్యమే అన్నిటి కన్నా గొప్పదని తెల్పినది.**

## 10)ధాత్రీతల నాథ! అంత ధర్మేతరనే?

**కవి పరిచయం: ఈ పద్యం ఆదికవి నన్నయ్య గారు రచించిన శ్రీ మదాంధ్ర మహాభారతం ,ఆది పర్వం చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడిన శకుంతలోపాఖ్యానం అను పాఠము లోనిది**

**సందర్భము:తనను వెనక్కు వెళ్లి పొమ్మన్న దుష్యంతుడితో తానూ అధర్మ పరురాలిని కానని దుష్యంతుడికి చెప్పే సందర్భము లోనిది.**

**అర్థము:"ఓ రాజా!! నేను ధర్మం లేని దానను కాను.**

**వివరణ:రాజా! నేను ఉత్తమ క్షత్రియుడైన విశ్వామిత్రుడికీ,పవిత్ర అయిన మేనకకు జన్మించి అధర్మం పలకడానికి తానూ అంత ధర్మం లేని దానను కాదని శకుంతల దుష్యంతుడితో పలికింది.**

## వ్యాసరూప ప్రశ్నలు:

**ప్రశ్న:శకుంతల రాజసభలో దుష్యంతుడికి కావించిన ధర్మ ప్రబోధాన్ని వివరించండి.**

**శకుంతల తన కుమారుడు భరతుడిని తీసుకొని దుష్యంత మహారాజు సభకు వచ్చి,అతడు తానెవరో తెలియనట్లుగా ప్రవర్తించడం సహించలేకపోయింది..**

**"ఓరాజా! ఎవరికీ తెలియదని ధర్మాత్ములకు అసత్యం పలకడం శోభించదు. మానవుడి ప్రవర్తనను వేదాలూ,పంచభూతాలూ,ధర్మమూ,ఉభయసంధ్యలూ,అంతరాత్మ,యముడూ,సూర్యచంద్రులూ, రాత్రింబగళ్ళూ మొదలైన ప్రకృతి శక్తులు ఎప్పటికి అప్పుడు గమనిస్తుండగా మానవుడు తన్ను తాను మోసం చేసుకోలేడు"అన్నీ తెలిసి ఏమీ తెలియనట్టుగా నన్ను అవమానించడం తగదు.**

**భార్య ప్రాముఖ్యత : ఇల్లాలు,గుణవతి,సంతానవతి,అనుకూలవతి అయిన భార్యను అవమానించే భర్తకు ఇహ,పర సుఖాలు ఏవీ దక్కవు.అనుకూలవతి అయిన భార్యను కలిగిన భర్తకు నిత్యం అశ్వమేధ యాగం చేసిన ఫలం లభిస్తుంది.అతడు పుత్రవంతుడు అవుతాడు.**

**ధర్మార్థ సాధనలో భార్య సాధనము.గృహనీతి విద్యకు నెలవు.సద్గతికి ఊతగర్ర.అనేక మంచి గుణాలకు నిలయము.భర్తకు భార్య తప్ప మరేమీ ప్రియమైనవి కావు.భార్యను గౌరవించేవాడి బాధలన్నీ తొలగి పోతాయి.**

భార్య భర్తలో సగము.బతుకులోనూ,చావులోనూ ఆమె భర్తనే అనుసరిస్తుంది.తండ్రీ కొడుకులకు భేదం లేదు.

పుత్రుడి ప్రాధాన్యత: మనిషి తన నీడను తాను నీళ్ళలో చూసుకున్నట్టు కొడుకులో తండ్రి తన రూపాన్ని చూసుకుంటాడు.పున్నామ నరకం నుండి రక్షించేవాడు కాబట్టి పుత్రుడు అంటారు.ఉత్తమ గుణవంతుడైన పుత్రుడు తల్లిదండ్రుల ఉభయవంశాల వారిని ఉద్ధరిస్తాడు.ఒక దీపం నుండి వేరొక దీపం పుట్టిన విధంగా నీ పుణ్య శరీరం నుండి ఈ పుత్రుడు జన్మించాడు.

ఒక్కసారి ఈ పుత్రుడి కౌగిలిలో ఉన్న సుఖాన్ని అనుభవించు..ముత్యాల హారాలూ,మంచి గంధమూ,వెన్నెల ఇవేవీ పుత్రుడి కౌగిలి ఇచ్చినంత సుఖాని కానీ,చల్లదనాన్ని కానీ ఇవ్వలేవు.ఈ పుత్రుడు వంశకరుండై,అనేక అశవమేద యాగాలు చేస్తాడని మునుపు ఆకాశవాణి చెప్పింది.కారణం లేకుండా ఇట్టి సద్గుణముల కుమారుడిని విడువ దగదు.

సత్య వాక్య ప్రశస్తి: మంచి చేద బావులు నూరిటి కన్నా ఒక దిగుడుబావి ఉత్తమము.నూరు దిగుడు బావుల కన్న ఒక్క మంచి యజ్ఞము ఉత్తమము .నూరు యజ్ఞాల కంటే ఒక్క సుతుడు ఉత్తముడు .అట్టి నూరుగురు సుతుల కన్నా ఒక సత్య వాక్యము మిక్కిలి ఉత్తమము.వేయి అశ్వమేధ యాగాలు చేసిన పుణ్యం కన్నా ఒక సత్యవాక్యము పల్కిన పుణ్యము చాలా గొప్పది. తీర్థ యాత్రాలు చేసిన ఫలమూ,వేదాలన్నీ చదివిన ఫలమూ ఇవేవీ సత్యం తో సమానవైనవి కావు.తెలిసిన వారు ధర్మాలన్నిటికన్నా సత్యమే గొప్ప అని చెపుతారు.కాబట్టి కణ్వాశ్రమములో నాకు చేసిన బాసను నెరవేర్చి,ఈ కొడుకును ఆదరించుము."అని ధర్మోపన్యాసము చేసినది.

**2)శకుంతలను దుష్యంతుడు స్వీకరించిన విధానాన్ని తెలపండి.**

దుష్యంత మహారాజు వేటకు వెళ్లి అక్కడ ఒక పుణ్య నదీతీరంలో కణ్వమహర్షి ఆశ్రమ0 లో శకుంతలను గాంధర్వ వివాహం చేసుకొని ,ఆమెకు పుట్టిన కుమారుడిని హస్తినాపుర సామ్రాజ్యానికి యువరాజును చేస్తాను అని మాట ఇచ్చి ,తాను రాజధానికి వెళ్లి ,శకుంతలను తీసుకొనిరావడానికి మంత్రులను పంపిస్తానని చెప్పి వెళ్ళి ,ఆ మాటను మరిచిపోతాడు.

ఇక్కడ ఆశ్రమంలో శకుంతలకు సర్వదమనుడు అనే కుమారుడు పుట్టాడు .ఎటువంటి సాధ్వులైనా వివాహిత స్త్రీలు ఎక్కువకాలం పుట్టింట్లో ఉండడం సరి కాదని భావించిన కణ్వ మహర్షి శకుంతలనూ,ఆమె కుమారుడినీ దుష్యంతుని వద్దకు పంపుతాడు.

శకుంతల నేరుగా దుష్యంతుని సభలో అడుగుపెట్టింది.దుష్యంతుడు శకుంతలను చూసి కూడా చూడనట్లు నటించాడు.దీన్ని శకుంతల తట్టుకోలేక పోయింది."మరిచిపోతే గుర్తు చేయవచ్చును .తెలియకపోతే తెలుపవచ్చును.కానీ తెలిసీ తెలియనట్టుగా అనటించే వాడికి తెలపడం బ్రహ్మకు కూడా సాధ్యం కాదని భావించిన శకుంతల అయినా వచ్చ్చు,వట్టిగా పోరాదని తన వృత్తాంతాన్ని రాజుకు జ్ఞాపకం చేయాలని నిశ్చయించుకొని

"ఓ రాజా! అనాడు వేట నెపంతో కణ్వాశ్రమానికి వచ్చి, నాకు సంతోషంగా ఇచ్చిన వాగ్దానాన్ని ఇప్పుడు జ్ఞాపకం చేసుకొనుము.బాల సూర్య తేజమున ప్రకాశించు యితడు నీ కొడుకు.వీ డిని ఆదరించి,యువరాజుగా అభిషేకము చేయుము."అని చెప్పగా దుష్యంతుడు తాను శకుంతల ఎవరో ఎరుగనని ,పొసగని మాటలు పలుకక ఎక్కడినుంచి వచ్చావో అక్కడికే తిరిగి పొమ్మని పలుకతాడు.దానితో శకుంతల మిక్కిలి దుఃఖించి ,కన్నీరు కారుస్తూ ఈ విధంగా పలికింది.

"ఇతరులకు తెలియదని,సాక్షులెవరూ లేరని , ఈ విధంగా తెలిసి కూడా మాట తప్పడం ధర్మాత్ములకు తగదు.మానవుడిని నడవడికను అనుక్షణం పంచభూతాలు,ధర్మము ,సంధ్యలు ,యముడు,చంద్రసూర్యులు, రాత్రిం బగళ్లు అనే మహా పదార్థాలు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండగా మనిషి తనను తాను మోసం చేసుకోలేడు.నాకు నీవిచ్చిన వరం గూర్చి వాటన్నిటికి తెలుసు.నా మీద మునుపటి లాగా దయ చూపించుము.భార్యను అవమానించిన వారికి ఇహ,పరములు రెండూ ఉండవు.అనుక్షణం భార్యతో ఉన్న వాడు కార్య సాధకుడూ,ఇంద్రియ నిగ్రహం కలవాడు ,పుత్రవంతుడూ అవుతాడు.

భార్య ధర్మార్థ సాధనకు పరికరము.సంతోషానికి కారణము.భర్తకు భార్యను మించి వేరేమీ సుఖాన్నివ్వ లేవు.భార్య భర్త కన్నా ముందు మరణిస్తే పరలోకంలో భర్త కోసం ఎదురు చూస్తుంది.ఒక వేళ భర్తే ముందు మరణిస్తే సహగమనం చేస్తుంది.ఇంతటి పరమ గల భార్యను అవమానించుట ధర్మము కాదు.

తండ్రియే కుమారుడిగా ప్రకాశిస్తాడు..తన నీడను నీళ్ళలో మానవుడు చూసుకున్నట్టు కొడుకులో తండ్రి తనను తానూ చూసుకుంటాడు.పున్నామ నరకము నుండి రక్షించువాడే పుత్రుడు అంటారు.నీ పుణ్య శరీరము వలన దీపము నుండి ఇంకొక దీపము వెలిగినట్లు ఈ కుమారుడు జన్మించాడు.

ముత్యాల హారాలు,చందన లేపనాలు ,వెన్నెల ఇవేవీ కుమారుడి కౌగిలి ఇచ్చే సుఖాన్ని కానీ,చల్లదనాన్ని కానీ ఇవ్వ లేవు.ఈ కుమారుడు వంశాన్ని వృద్ధి చేసేవాడని ,నూరు అశ్వమేధ యాగాలు చేస్తాడని ఆకాశ వాని చెప్పింది.ఇంతటి గొప్ప గుణాలు కల .కులాన్ని విస్తరించగల కుమారుడిని ఆనాటి మాట తప్పి నిరాదరించడం సరికాదు.

నూరు చేబావుల కంటే ఒక దిగుడు బావి మేలు.నూరు దిగుడుబావుల కంటే ఒక ఒక మంచి యజ్ఞము మేలు.నూరు యజ్ఞాల కంటే ఒక కుమారుడు మేలు.నూరుగురు కుమారుల కంటే కూడా ఒక సత్య వాక్యము మేలు. సత్య వాక్యాలన అశ్వ మేధ యాగం కన్నా గొప్పది.తీర్థయాత్రలకు పోవడం కానీ,వేదాలన్నీ అభ్యసించడం కానీ సత్య వాక్యంతో సమానమైనవి కావు.కాబట్టి సత్యవాక్యాలకుడివై, ఆనాటి మాటను జ్ఞాపకం చేసుకొని కొడుకును కరుణించుము.

క్షత్రియశ్రేష్ఠుడైన విశ్వామిత్రుడికీ ,పవిత్ర చరిత్ర అయిన మేనకకూ జన్మించి నేను అసత్యాలు పలికేంత అధర్మపరురాలిని కాను"అని సత్య వాక్య ప్రాధ్యానత,భార్య స్థానం,కుమారుడి విశిష్టతా గూర్చి ఉపన్యసించగా దుష్యంతుడుతానసలు ఎన్నడు చూడ లేదని ,ఈ కొడుకు ఎక్కడి నుంచి వచ్చాడని ,వచ్చిన చోటికే పొమ్మని నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాడుదీనితో శకుంతల తన జీవితం పుట్టినప్పటి నుంచి దుఖమయమే అని భావించి,కన్నీటిని తుడుచుకొనుచూ ఇక తనకు దైవమె తప్ప వేరేమీ శరణ్యం లేదని భావించి తిరిగి పోవడానికి సిద్ధపడుతుంది..అప్పుడు అందరూ వినేటట్టుగా ఆకాశవాణి " వీడు నీకూ శకుంతలకు పుట్టిన ప్రియమైన కుమారుడు.ఈ సాదీమని శకుంతల సత్యమునే చెప్పింది...ఈమెను స్వీకరించి ఆదరించుము "అని సభలోని వారందరూ ఆశ్చర్యపడేటట్లుగా చెప్పింది.దానితో సంతోషించిన దుష్యంత మహారాజు కణ్వాశ్రమంలో తమ ఇద్దరి మధ్యన జరిగింది లోకానికి తెలియాలనే తాను ఆ విధంగా నటించానని ,ఇప్పుడు ఆకాశవాణి అందరికి తెలియచెప్పింది"అని పలుకుతూ కొడుకును ఎత్తుకొని కౌగిలించుకొని,శకుంతలను మిక్కిలి ప్రేమగా గౌరవించాడు.

## An Astrologer’s Day
### - R. K. Narayan

The short story “An Astrologer’s Day” was written by R. K. Narayan. All his stories are located in the imaginary town, “Malgudi”. He received Sahitya Akademi award for his novel “The Guide”. His stories contain the subtle humour and they end with an ironic twist.

The locale of the story is the market place in Malgudi and the time is mid-day. The astrologer sits under the tamarind tree with his cowrie shells and other paraphernalia. There are all kinds of vendors: medicine sellers, groundnut vendors, cheap cloth sellers and magicians etc. Beside the astrologer sits a groundnut vendor. The astrologer paints sacred ash and vermillion on his forehead and wears saffron colour dress. He does not have any light but he gets some light from the flare of groundnut vendor. At nightfall, the crisscross of lights with shadows creates an atmosphere suitable to the business of the astrologer.

In his business, he generally allows the customers to speak as much as they can. He gets enough details to enchant them with his tricks. When the lights have almost decreased, a customer comes to ask him for his future. When the customer lits his cheroot, the astrologer recognises who the customer is. The customer is astonished when he says his name and his past incidents. He threatens the customer that if he comes to this village and this direction, he will die.

The ironic twist of the story is that the customer is none other than the person with whom the astrologer fought and attempted to kill him. Thus, the astrologer gets rid of the person and the guilt of murder.

*****

## Of Studies
### – Francis Bacon

The essay “Of Studies” was written by Francis Bacon. He belongs to the Elizabethan age. He is one of the oft-quoted essayists in the world. His essays try to throw away the ancient structures.

This essay presents the benefits of the studies. It categorises various kinds of books. The essayist tries to say that there is a variety of scope with studies.

Bacon says that the benefits of the studies are three types: we study for delight, for ornament, and for ability. If one studies too much for delight, he loses interest. Bacon says that some books are to be tasted, some other are to be swallowed and some few are to be chewed and digested. He mentions that reading makes a full man, speaking makes a ready man, and writing makes an exact man.

In conclusion, he tells that history makes men wise, poetry makes witty, philosophy makes deep. He advises us to take the profession that suits our studies.

## A Poison Tree
### – William Blake

**Reference:** These lines are taken from the poem "A Poison Tree". It was written by William Blake. He belongs to the early period of Romantic age, and his famous collection of poems is "Songs of Innocence". He is famous for the simple style with great meaning.

**Context :** This poem revolves around the anger. In presenting the disastrous effects of anger in one's life, the poet portrays how the angry grows steadily in one's mind.

**Explanation:** In this poem, the speaker told that when he was angry with his friend, he expressed his anger and it ended. But he did not tell him and so it grew. He wondered his anger in tears and with fears. When his enemy died of eating poisonous fruit, the speaker was happy to see his enemy's dead body under the poison tree.

**Significance:** This poem reminds us how the forbidden apple spoilt Adam and Eve in the Bible. In the same way, the apple in this poem kills the enemy of the speaker.

***

## The Rising of the Moon
### – Lady Gregory

**Reference:** These lines are taken from the drama "The Rising of the Moon". It was written by Lady Gregory. She is one of the famous writers of "Irish Literary Revival". She worked to establish Irish Literary theatre and Abbey Theatre.

**Context :** The setting of this drama is the Irish struggle for independence. The two central characters of this drama are a sergeant and a patriot. The former represents the police whereas the latter represents the fugitive who is fighting for independence.

**Explanation:** When the curtain rises up, the sergeant is on duty to arrest the fugitive for rewards and promotion. The fugitive comes there in rags and as a ballad singer. He starts singing the Irish revolutionary songs. Those songs stir in the hidden desire of independence in the sergeant. He recollects his past days of singing those songs. When the fugitive reveals his identity, at first the sergeant wants to kill him but later he helps him to escape and fight for the Irish independence.

**Significance:** The Irish struggle for independence is symbolised in the rising of the moon. It is said that the sun never sets in the British Empire.

**Arjun**

**- Mahasweta Devi**

"Arjun" is a thought – provoking short story written by Mahaswetha Devi, a human rights activist and a fiction writer. She worked for the upliftment of the tribes in Bengal and Bihar. Her famous works are "Mother of 1084", "Aranyer Adhikar", "Rudali ", etc. Her first book was "Jhansir Rani." She got the Sahitya Academy Award in 1979 for her "Aranyer Adhikar". She got the Padma Shiri and Padma Vibhushan award from the Govt. of India and the Ramon Magasaysay Award from the govt. of Philippines.

"Arjun" is a short story in which Shabars, the tribes of Purulia ,saved the arjun tree which they considered a manifestation of the divine. Ketu Shabar was a tribal youth from Purulia. He worked for Bishal Mahato, a landlord. Ketu was in and out of jail many times. His crime was clearing the jungles for the paddy crop of Bishal Mahato. Ram Haldar, the saw – mill owner, transported the trees. Mahato and Haldar belonged to different parties, but both exploited Ketu and others.

Ketu and his companions looked upon Mahato and Haldar as deities. They obeyed their orders. Ketu never questioned his predicament. He accepted it as his fate.

One day Bishal Mahato ordered Ketu to cut down the arjun tree .Ketu was startled and asked: "Why babu? " Mahato replied:" Just do what I say". Mahato and Haldar hoisted different flags but they were like sugar in milk. Mahato himself compared cutting the tree to the death of a Mahapatra, a noble soul.

Ketu thought it over. He discussed it with his friends Diga, Banarmali and Pitamatar for a solution. Diga was an educated person among them. Their predicament was strange. They would be sent to jail if they obeyed or disobeyed the orders,

Diga advised them to involve other tribals like Santhals, Khedia, Bhumij too. The tree was inextricably linked with their lives. It evoked past memories in their minds. During festivals and weddings, they went round the arjun tree, beating their dhol, dhamsas. It was their goddess. It brought them good luck.They believed, it had medicinal properties. The tribals revered the arjun tree. It was the only relic of the Bandihi jungles. The tree stood at the intersection. It was the last mute symbol of their existence. It was there from time immemorial. They recalled stories about the arjun tree. They offered prayers to it before going on hunting expeditions. The full grown arjun tree was very grand. It had a shining bark and the top was touching the sky. During summer, it provided cool shade. That one tree was the entire jungle for them. They were the children of the forest. Till they built there huts, they lived under the arjun. When Halder burnt their shanties, Santhals came to the tree for shelter and consolation.

Diga struck upon a plan. They assured Mahato that work would be done by the time he returned from the town. As Bishal Mahato neared the village, his head reeled to see the tree alive. All around the tree the sound of the dhol-dhamsa-damak and nagra boomed. A huge crowd had gathered around the arjun. The tree was covered with garlands. People from all the tribes had gathered to worship the tree.

Ram Haldar informed Bishal Mahato that the Gram Devata had made them do it. Diga had a dream; in that dream Bishal Mahato instructed them to build a concrete base around the trunk. A mela was going on Haldar and Mahato realized that the tribals made fools of them.
A stupendous crowd was there. Ketu was dancing away like a maniac with his dholok. Bishal got scared. A strange fear gripped him.

On this happy note Mahaswetha Devi concludes the story. Thus, the tribes save the arjun tree from the clutches of the landlords with a clever plan. The story is very inspiring. It is very relevant too.

## Woman
**– Ismat Chugtai**

**Introduction:-** Ismat Chugtai was a famous Urdu writer and an expert in gender studies. She fought for women's rights. Being an Indian Muslim writer of pre -independence days, she needed a lot of courage to speak frankly. She belonged to the Progressive Writers Association.

"Woman" is a caustic attack launched by Ismat Chughtai on the illogical proclamations made by great thinkers of every age about women. Some emphasized her beauty. Some focused on her purity. Some lifted her up to the skies, some others flung her into the mud. Some called her angel. Others called her (a devil) Satan's aunt. These remarks baffled the author.

In this patriarchal society, men said man was cruel and women quietly became submissive. Men said that a woman was faint-hearted, and she got scared of a mouse. Men expected her to sacrifice and she sacrificed her life in a flash.

Very rightly Ismat Chugtai asks when a woman's honour is ravaged, why can't a man's be? Does he have no honour to lose? A woman has an illegitimate child, but not a man. Why? Ismat Chugtai laughs at the ridiculous accusations made by men against women.

A widow's bangles are shattered but a widower's watch, spectacles or huqqah are not. A widow cannot wear colourful dress but a widower walks around suited and booted. Thus society treats widows very cruelly.

A woman is repeatedly told to be a good mother, daughter, wife and daughter-in-law, Ismat rightly questions whether women asked men any time to bear children or nurse them. This is because of man's inferiority. Man is afraid of equality with woman.

Towards the end of the essay Ismat Chugtai talks about the positive side of the modern scenario.
Differences are disappearing. Women are participating in every sector. Men are sharing domestic chores with women. If the wife makes the beds, the husband prepares the milk bottles. They prepare breakfast together, get ready their children and leave for work. Even the house wife does not merely gossip all the time. She washes and irons clothes, buys rations, does part – time job.

In conclusion, Ismat Chugtai offers a few wise suggestions to us.

1. In college or school women should be students and nothing else.
2. In offices, women should focus on work.
3. At the office, we are all humans, not weaker or stronger sex.
4. Last but not least, marriage is not a person's only goal.

Thus, in this essay, Ismat Chugtai raises many critical questions on gender discrimination and offers very useful suggestions to set right the situation.

## Father Returning Home
### - Dilip Chitre

Dilip PUrushottam Chitre is a famous poet. He excelled in English as well as Marathi. His poetry collection is "As Is Where Is". His writings reflect urban culture. Besides poetry, he excelled at painting and film-making.

The poem presents the plight of an old man who lives in the city. The narrator is the son of the old man. The old man is returning home by the late evening train. He is a daily commuter. He is standing among silent commuters. He does not pay attention to the suburbs passing by. His shirt and pants are soggy. His raincoat is stained. His bag, full of books, is torn. His eyes are dim.

He gets off the train like a word dropped from a long sentence. It is a very apt simile. No one notices him. He hurries across the platform, crosses the railway line, enters the lane and walks onward with his dirty chappals.

At home, he drinks weak tea, eats a stale chapatti, and reads a book. He expresses his disgust upon man's estrangement silently in the washroom. He trembles at the sink, when cold water touches his hands. His children don't share their jokes or secrets with him. He goes to sleep listening to the radio and dreaming about ancestors and grandchildren. In his dreams, he sees nomads conquering the subcontinent.

The poem conveys the bleakness of the old man's life. The poet uses certain words and imagery to create an atmosphere of desolation: silent, stale, yellow, grey, dimmed, fade, weak, narrow etc. His life is stale like the chapatti he eats. He is neglected by his family members. He is sandwiched between other commuters in the train. His dress is stained and he looks tired. His condition is pitiable.

Thus, the poem depicts the plight of old men in metros who must work to earn money. The poem sensitizes us to the issues of the old people. At the same time, we must agree that the scenario is fast changing. Nowadays, old people are asserting themselves by setting aside a sum of money for their comfortable retired life. They are leading an active and independent life.

## Jatra
### - Arjun Deo Charan

Arjun Deo Charan is a poet, theatre director and playwright from Rajastan. He has been the Chairman of Rajastan Sangeet Natak Akademi since 2011. He received Sahitya Akademi Award for his Rajastani play "Dharam Judh".

This play focuses on the erosion of human values in the present-day society. It makes us understand that those values are hard-earned by our ancestors and they are a guiding light to all the human beings. It requests us to follow those values to save the humanity.

This play begins with the interaction between Pathway and Shadows. Pathway symbolizes the right path one has to tread upon and shadows are manifestation of human values such as truth, morality, good-conduct, honesty,

concern and love. The fire in the pitchers that are there on their heads represents the heritage of humans. When Shadows are ready to leave from this place as man has become a terrible beast and society is thoroughly corrupt, Pathway stops them and it is willing to accompany them to go to the police station for the protection of values.


At the police station, the Sepoy1 misunderstands them as dangerous and threatens them to leave the place at once. Shadows reach the temple and they overhear the plan of some masked men about terroristic activities. They go again into the police station to inform about it. The Sepoys and Inspector wrongly call Shadow as terrorist and arrest it. They produce it at the court.

At the court, Shadow comments on swearing on the *Gita.* It says that many are not telling truth even after swearing on the *Gita.* Therefore, the judge must be guilty of this abuse of the *Gita.* It also comments that the blindfold of the goddess of Justice must be removed on the premise that seeing justice is more important than mere hearing. Finally, the Judge pronounces life imprisonment to Shadow i.e. to humanism.

Shadow objects that while the hands and legs of the humanism are fastened with shackles, the people are dumbfounded. It says that people should not worry about death because all are journeying from the mother's womb to the tomb. It also says that fighting injustice is not a crime and tolerating injustice as a passive witness is a crime. The play ends with Shadow's waiting for a man to take the charge of the torch of humanism before it becomes extinct.

*******

## Telugu Internal Examination in Google Form



# Telugu Internal ,GDC,MNCL ,2020

MARKS 20
TIME:30MTS

ANSWER ALL QUESTIONS

ramdulam@gmail.com Switch account

* Required

Email *

Your email

NAME

Your answer

GROUP +HT NO

Your answer

1.తిక్కన ఏ కాలానికి చెందిన వాడు? *

1 point